# మెడికల్ కాలేజీల్లో ప్రవేశాలకు ఉమ్మడి పరీక్ష!

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా అండర్‌గ్రాడ్యుయేట్, పోస్టుగ్రాడ్యుయేట్ వైద్య కోర్సుల్లో ప్రవేశాలకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహించేందుకు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఎంసీఐ) రంగం సిద్ధం చేస్తోంది. వచ్చే ఏడాది నుంచి ఈ విధానాన్ని అమలు చేసేందుకు విధివిధానాలను రూపొందించాలని సీబీఎస్ఈని కోరింది. ఈ విషయాన్ని కొత్తగా ఏర్పాటైన ఎంసీఐ గవర్నర్ల బోర్డు మంగళవారం ఢిల్లీలో వెల్లడించింది. సంస్థ ప్రతిపాదనకు ప్రైవేటు మెడికల్ కాలేజీలు అంగీకారం తెలిపినట్లు పేర్కొంది. 'వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహించాలని భావిస్తున్నాం. తదుపరి సమావేశంలో ఇందుకు సంబంధించిన తేదీలను ప్రకటిస్తాం' అని ఎంసీఐ గవర్నర్ల బోర్డు చీఫ్ ఎస్.కె. సారిన్ విలేకరులకు తెలి... ప్రవే

స్థానం

త్తిడిని

గణనీయంగా తగ్గించవచ్చని అభిప్రాయపడ్డారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, మైనారిటీ మెడికల్ కాలేజీలకు ఇదే విధానం వర్తిస్తుందన్నారు. ఇంజనీరింగ్, మెడిసిన్ కోర్సులకు ఉమ్మడి ప్రవేశ పరీక్షలు నిర్వహించాలన్న హెచ్‌ఆర్‌డీ మంత్రిత్వశాఖ ప్రతిపాదన గురించి ప్రశ్నించగా దానిపై తమ వద్ద ఎటువంటి సమాచారం లేదన్నారు. కాగా, రీరిజిస్ట్రేషన్‌తో పాటు గుర్తింపు కోసం 15 కొత్త మెడికల్ కాలేజీలు పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలించినట్లు ఆయన తెలిపారు. అలాగే దేశవ్యాప్తంగా మెడికల్ కాలేజీల్లోని ఫ్యాకల్టీ సభ్యుల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం కొత్త పథకాన్ని ప్రవేశపెట్టినట్లు వివరించారు. కాగా, మైనారిటీ లేదా ప్రైవేటు మెడికల్ కాలేజీలు సీట్ల రిజర్వేషన్ కోటాను మెరిట్ ఆధారంగానే భర్తీ చేయాల్సి ఉంటుందని ఎంసీఐ బోర్డు సభ్యుల్లో ఒకరైన దేవిశెట్టి పేర్కొన్నారు. దేశంలో ఏటా సుమారు 32 వేల డిగ్రీ, 13 వేల పీజీ మెడికల్ సీట్లకు ప్రవేశ పరీక్షలు జరుగుతున్నాయి.

21-09-2010 Eenadu